క్లుప్తంగా

డిగ్రీ కళాశాలకు నాక్ బీ ప్లస్ గ్రేడ్

ఉలవపాడు: స్థానిక జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నాక్ బీప్లస్ గ్రేడ్ లభించిదని ప్రిన్సిపాల్ సుధారాణి బుధవారం తెలిపారు. గత నెల 28, 29 తేదీలలో నాక్‌పీర్ టీం కళాశాలలో మౌలిక వసతులు, భోధనా విధానాలు విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. కళాశాలకు సీజీపీఏ లో 2.52 గ్రేడ్ పాయింట్లు ప్రదానం చేశారు. బీప్లస్ గ్రేడ్ రావడంతో ఆమె హర్షం వ్యక్తం చేశారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు



కొండపి ఉన్నత పాఠశాలలో క్రికెట్ జట్టుతో సచివాలయ సిబ్బంది

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలంలోని 14 గ్రామ సచివాలయాల పరిధిలో బుధవారం ఆడుదాం–ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. కొండపి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పెరిదేపి పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా క్రికెట్ పోటీలో పాల్గొని సత్తా చాటారు. పంచాయతీ సెక్రటరీ అంకయ్య, గ్రామ సచివాలయ సెక్రటరీ పార్వతి, డిజిటల్ అసిస్టెంట్ జాషువా, పీడీ రవికిరణ్, పీఈటీ షేక్ సుల్తాన్ బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న సర్పంచ్

వెలిగండ్ల: సావిత్రిబాయి పూలే విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని సర్పంచ్ టి. సురేష్‌బాబు అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వెలిగండ్ల ప్రాథమిక పాఠశాల(జనరల్)లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బత్తుల రమణమ్మ, మల్లేశ్వరి, టి విద్యుల్లతలను సర్పంచ్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓలు దాసుప్రసాద్, డి రామిరెడ్డి, ఐఈఆర్‌టి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

అనారోగ్యంతో మర్లపాడు వీఆర్ఏ మృతి



కోటేశ్వరమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న డీటీ శ్రీనాథ్

టంగుటూరు: అనారోగ్యంతో మర్లపాడు వీఆర్ఏ దేవరపల్లి కోటేశ్వరమ్మ(70) బుధవారం మృతి చెందారు. ఆమె మృతదేహానికి డిప్యూటీ తహసీల్దార్ శ్రీనాథ్, వీఆర్వో జోషి, కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోటేశ్వరమ్మ 50 ఏళ్లుగా వీఆర్ఏగా విధులు నిర్వహించారని డీటీ శ్రీనాథ్ తెలిపారు.

యువతకు ఉన్నతిలో శిక్షణ

వెలిగండ్ల: జాతీయ ఉపాధి హామీ పథకం, వైఎస్సార్ క్రాంతి పథం సంయుక్తంగా చేపడుతున్న ఉన్నతిలో యువతకు శిక్షణ ఇస్తున్నట్లు కనిగిరి క్లస్టర్ ఏపీ కళ్యాణ్, జేసీఓ నర్మద తెలిపారు. పదో తరగతి పాసై ఉండి 18–35 ఏళ్ల వయసు కలిగి ఉపాధి హామీ పథకంలో 2019–20లో 100 రోజులు పని పూర్తి చేసిన వారు అర్హులన్నారు. రిటైల్ ట్రైనీ అసోసియేషన్ మార్కెటింగ్ స్కిల్, రిటైల్ సూపర్‌వైజర్, ఎలక్ట్రికల్ అసెంబ్లింగ్ ఆపరేటర్, ఎలక్ట్రికల్ అసెంబ్లింగ్ ఆపరేటర్, పీసీబీ ఆపరేటర్, ఇన్వెంటరీ క్లర్క్ కోర్సుల్లో శిక్షణ ఇస్తారన్నారు. 90 రోజల పాటు శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ అనంతరం ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. పూర్తి వివరాలకు 95531 84107 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పింఛన్ పెంపుతో పేదల కళ్లల్లో ఆనందం

● మున్సిపల్ చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ పెంపుతో పేదల కళ్లల్లో ఆనందం నింపిందని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక నాల్గో సచివాలయంలో నూతన పింఛన్లను బుధవారం పంపిణీ చేశారు. కౌన్సిలర్లు తమ్మినేని సుజాతరెడ్డి, పోతిరెడ్డి రాజారెడ్డిల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చైర్మన్ గఫార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పింఛన్ రావాలంటే నాయకుల చుట్టూ తిరగాలి లేదా వారి పార్టీ కండువా వేసుకోవాలన్నారు. కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా పథకాలు అందుతున్నాయన్నారు. ప్రభుత్వం చేపట్టిన 35 సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్ను మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, కౌన్సిలర్లు రామనబోయిన శ్రీను, దాసరి మురళీ, కో ఆప్షన్ సభ్యుడు జి.అబ్రహం లింకన్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ జానీ, సచివాలయ అడ్మిన్, సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



పింఛన్ నగదు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

హనుమంతునిపాడు: మండల పరిధిలోని లింగంగుంట్ల సచివాలయంలో వైఎస్సార్‌పింఛన్ కానుక కార్యక్రమాన్ని బుధవారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. సర్పంచ్ మద్దీ రత్తాలు అధ్యక్షతన పింఛన్ల పంపిణీ చేశారు. తొలుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వైఎస్ ఎంపీపీ కోలా బెంజి, మండల సచివాలయ గృ హ సారథుల కన్వీనర్ మద్దీ తిరుపతయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ రూ.3 వేలకు పెంచామన్నారు. ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేసి జగనన్ను మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు.

ప్రజా ఆరోగ్య రక్షణే ధ్యేయం

కనిగిరి రూరల్: ప్రజా ఆరోగ్య రక్షణే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను అమలు చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక పామూరు రోడ్డులోని నాల్గవ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమంను బుధవారం మున్సిపల్ చైర్మన్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్‌లు ప్రారంభించారు. అనంతరం కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, పోతిరెడ్డి రాజాల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చైర్మన్ గఫార్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్‌రాజు మాట్లాడుతూ ఆరోగ్య సురక్షా పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకుల రెడ్డి మాట్లాడుతూ ఇంటి వద్దకే వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేసి, నాణ్యమైన వైద్యాన్ని అందించి ఉచితంగా మందులు అందించే బృహత్తర కార్యక్రమం ఆరోగ్య సురక్షా పథకమన్నారు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సృజన, కౌన్సిలర్లు దాసరి మురళీ, జానీ, రామనబోయిన శ్రీను, కో ఆప్షన్ సభ్యుడు జి.అబ్రహం, స్థానిక నాయకులు పాల్గొన్నారు. శిబిరంలో పలువురు వైద్యులు పాల్గొని, రోగులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.



కనిగిరిలో శిబిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్

ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలే



హెచ్ఎంపాడులో సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి నివాళులు



పామూరులో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నివాళులు

పామూరు: మహిళల విద్యతోనే సమాజంలో మార్పు తథ్యమని గుర్తించి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు నడుం బిగించిన మహోన్నత మూర్తిని సావిత్రిబాపూలే అని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.సెంట్రింగ్ చాంద్‌బాషా అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సావిత్రిబాపూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్, కోఆప్షన్ నాయబ్‌రసూల్, షేక్.అబ్దుల్, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్‌ఖాదర్‌బాషా, జొన్నలగడ్డ గోవిందయ్య, బొమ్మన శ్రీనివాసులు, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): మహిళల అక్షరాస్యతతోనే సమాజంలో మార్పు తథ్యమని గుర్తించి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు నడుం బిగించిన మహోన్నత మూర్తి, తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాపూలే అని శీలంవారిపల్లె జెడ్‌ఎస్‌ప్లస్ ఇన్‌చార్జ్ హెచ్ఎం విష్ణు అన్నారు. మండలంలోని శీలంవారిపల్లె జెడ్పీహెచ్ఎస్ ప్లస్ పాఠశాలలో సావిత్రిబాపూలే జయంతి వేడుకలు నిర్వహించారు.

హనుమంతునిపాడు: సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మహమ్మందాపురం, సీతారాంపురం, కస్తూరిబా, పెద్దగొల్లపల్లి, వాలిచర్ల, నందనవనం, ముప్పాళ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. హెచ్ఎంలు జీవి సురేష్ బాబు, కె.శ్రీనివాసులు సావిత్రిబాయ్ సేవలను వివరించారు. పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతలు అందజేశారు.

కనిగిరి రూరల్: సావిత్రి భాయి పూలే జయంతి వేడులను బుధవారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిస్సా సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక ఏబీ సూపర్ స్పెషాలిటీ క్లినిక్ నందు జరిగిన జయంతి వేడుకల్లో సావిత్రి భాయి చిత్రపటానికి గుండె వైద్య నిపుణులు డాక్టర్ బీఎస్‌వీ కృష్ణ చైతన్య పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో థెరిస్సా సేవా సంస్థ గౌరవాధ్యక్షుడు సయ్యద్ యాసీన్ మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే జీవితం పలువురికి ఆదర్శనీయమన్నారు. తొలి దళిత మహిళా ఉపాధ్యాయురాలిగా, స్త్రీ జాతికి విద్యను నేర్పిన మొదటి మహిళగా ఎంతోకీర్తి సాధించారని కొనియాడారు. ఏబీ సూపర్ స్పెషాలిటీ క్లినిక్ నిర్వాహకులు ఎస్‌కే నాయబ్ రసూల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో థెరిస్సా సేవా సమితి నాయకులు ఎస్ఎస్ రసూల్,పసుపులేటి అరుణోధర్, కోఆప్షన్ సభ్యుడు జి.అబ్రహం లింకన్, ఎస్‌కే పీర్ల మస్తాన్‌వలి, ఏఎంసీ డైరెక్టర్ బొట్టు శ్రీను, నాయకులు వాగిచర్ల వెంకటేశ్వర్లు, నాదేళ్ల నరసింహారావు, బీసీ నాయకులు ద్రోణాదుల చెంచులు, కె.పెద్దన్న, కంటు గురవయ్య, కోమటిగుంట్ల బాబురావు, నారపుశెట్టి లక్ష్మీ నర్సయ్య పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలంలోని కె.ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు సునన్నకుమార్ పూలమాల వేసి నివాళులర్పించి, ఆమె గొప్పదనాన్ని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



శీలంవారిపల్లెలో సావిత్రిబాయ్‌పూలే చిత్రపటానికి నివాళులు



కనిగిరిలో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైద్యులు



కె.ఉప్పలపాడులో సావిత్రిబాయి చిత్రపటానికి ఉపాధ్యాయుల నివాళి

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

● ఎంపీపీ వాకా వెంకటరెడ్డి

మర్రిపూడి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్నాయని జిల్లా ఎంపీపీల సంఘ అధ్యక్షుడు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడారు. ముందుగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. అభివృద్ధిని చూసి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. మర్రిపూడి హైస్కూల్ విద్యార్థులు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా కోలాటం ప్రదర్శించారు. వైద్య శిబిరం నిర్వహించారు. క్లాప్ మిత్రలకు సన్మానం చేశారు. పంచాయతీ ఆవరణలో సేంద్రియ వ్యవసాయం, డ్రోన్ సహాయంతో పంటలకు పురుగు మందు పిచికారీ చేయడాన్ని ప్రదర్శించారు. అభివృద్ధి పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యకమంలో మండల పరిషత్ ఏవో ఎస్‌కే ఖాశింపీరా, సర్పంచ్ కె.భాస్కర్, వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటేష్, ఏఈ జైపాల్, పంచాయతీ కార్యదర్శి, సీహెచ్ శ్రీనివాసరావు, బీజేపీ కొండపి నియోజక సమన్వయకర్త టి.శ్రీనివాసులు, ఎంఈఓ ప్రసాదురెడ్డి, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, ఇనుకొల్లు మాదిరెడ్డి,డీ శివరామయ్య, కె.ఇజ్రాయిల్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



మర్రిపూడిలో పోస్టర్లు ప్రదర్శిస్తున్న ఎంపీపీ, అధికారులు

పొగాకులో అన్య పదార్థాలు తొలగించాలి

పొన్నలూరు: పొగాకులో అన్య పదార్థాలను క్షేత్ర స్థాయిలోనే రైతులు గుర్తించి తొలగించాలని వేలం కేంద్రం నిర్వాహణాధికారి చైన్‌రామ్ మీనా సూచించారు. మండలంలోని ముండ్లమూరివారిపాలెం గ్రామంలో బుధవారం ఆకు రెలుపు, క్యూరింగ్, గ్రేడింగ్ విధానంపై పొగాకు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు ముదురు పొగాకు తోటలు దెబ్బతినటం వల్ల అడుగు ఆకులను వదిలేసి పక్వానికి వచ్చిన వాటిని మాత్రమే రెలచాలన్నారు. ఆకు అల్లిక సమయంలో తారు బల్లలు విధిగా వాడాలన్నారు. గ్రేడింగ్ సమయంలో బుట్టలను అందుబాటులో ఉంచుకుని అన్యపదార్థాలు వేయాలని చెప్పారు. అనంతరం పొగాకు తోటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఐటీసీ మేనేజర్ వెంకట్రావు, జీపీఐ మేనేజర్ ఉన్నం శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.



పొగాకు తోటను పరిశీలిస్తున్న అధికారులు

గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

సీఎస్‌పురం(పామూరు): ప్రభుత్వం ఉచితంగా సమకూర్చిన వంట గ్యాస్ కనెక్షన్‌లను మహిళలు వినియోగించుకోవాలని తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావులు అన్నారు. మండలంలోని కోవిలంపాడు, కంభంపాడు గ్రామాల్లో బుధవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర సర్పంచ్‌లు మర్రి రామయ్య, షేక్.ఖాదర్‌బీ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను వివరించారు. వ్యవసాయంలో డ్రోన్ పరికరాల ప్రాధాన్యత, వినియోగించు విధానంపై రైతులకు నమూనా ద్వారా వివరించారు. అనంతరం గ్యాస్ లబ్ధిదారులకు మంజూరైన ఉచిత గ్యాస్ కనెన్షన్లను పంపిణీ చేశారు. ఈఓపీఆర్‌డీ కె.సుందరరామయ్య, వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్.బజాజ్‌బుజ్జి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేవీ రమణయ్య, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు గ్యాస్‌కనెక్షన్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ, సర్పంచ్‌లు, నాయకులు

అర్హులైన అసైన్డ్ రైతులకు సంపూర్ణ హక్కులు

● జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

మర్రిపూడి: జిల్లాలో అసైన్‌మెంట్ భూమి కలిగిన అర్హులైన రైతులకు సంపూర్ణ హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని గుండ్లసముద్రం పంచాయతీ పరిధిలోని ఎస్టీ రాజుపాలెం గ్రామం మీదుగా వెళ్తున్న రైల్వేలైన్‌ను జేసీ బుధవారం పరిశీలించారు. మర్రిపూడి తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించిన అనంతరం జేసీ మాట్లాడుతూ.. అసైన్‌మెంట్ భూములకు పట్టాలు ఇచ్చి 20 ఏళ్లు పూర్తయితే సదరు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత హక్కు కల్పిస్తుందన్నారు. మండలంలో అసైన్డ్ రైతులు ఎంత మంది ఉన్నారు? ఎంత మంది సంబంధిత పత్రాలను సచివాలయంలో అందజేశారో నిశితంగా పరిశీలించాలని తహసీల్దార్ హరిబాబును ఆదేశించారు. దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. డిప్యూటీ తహసీల్దార్ భూపతి, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న జేసీ శ్రీనివాసులు

నేడు పింఛన్ల పంపిణీ

ఉలవపాడు: మండల పరిధిలో నూతనంగా మంజూరైన పింఛన్లు పంపిణీ కార్యక్రమం గురువారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని ఎంపీడీఓ విజయ తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి హాజరవుతారని తెలిపారు.

విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ

టంగుటూరు: మండలంలోని కందులూరు ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్స్‌ను నాయకులు ఉప్పలపాటి రామరాజు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. డిజిటల్ విద్యలో భాగంగా అందించిన ట్యాబ్స్‌ను విద్యార్థులు సక్రమంగా వినియోగించుకుని ఉన్నత విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కాకర్లపూడి రజిని, వైస్ చైర్మన్ సుల్తాన్, పసుమర్తి ఆనంద్, ఉపాధ్యాయులు శ్రావణ్ కుమార్, రాధిక రాణి, నరేంద్ర, వెంకటేశ్వర్లు, వసుంధర, సుభాషిణి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కందులూరులో విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ చేస్తున్న నాయకులు

డిజిటల్ అసిస్టెంట్‌కు తీవ్ర గాయాలు

గుడ్లూరు: బైక్‌ను ఇన్నోవా కారు ఢీ కొనడంతో బైక్ నడుపుతున్న డిజిటల్ అసిస్టెంట్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని జాతీయ రహదారిపై మోచర్ల -వీరేపల్లి గ్రామాల మధ్య బుధవారం సాయంత్రం జరిగింది. వివరాలు ప్రకారం ఉలవపాడుకు చెందిన కీర్తీ క్రిష్ణ మోచర్ల సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. క్రిష్ణ బుధవారం సాయంత్రం విధులు ముగించుకొని బైక్‌పై ఉలవపాడుకు వెళుతుండగా మోచర్ల దాటగానే నెల్లూరు నుంచి ఒంగోలు వైపు వెళుతున్న ఇన్నోవా కారు బైక్‌ను వెనుక వైపు ఢీ కొట్టి అదుపు తప్పి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకొని పోయింది. దీంతో రోడ్డుపై పడ్డ క్రిష్ణకు తీవ్ర గాయాలు కాగా.. కారులో ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకొని సంఘటనా స్థలానికి చేరుకొన్న 108 సిబ్బంది సురేష్‌కు సీపీఆర్ చేసి మెరుగైన వైద్యం కోసం హైవే పెట్రోలు వాహనంలో ఒంగోలుకు తరలించారు.



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్రిష్ణ

కొలతలపై మేట్లకు అవగాహన

లింగసముద్రం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మహిళా మేట్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు శిక్షణా కార్యక్రమం ఏపీఓ ఎస్‌కే సమీర్‌బాషా బుధవారం నిర్వహించారు. మస్టర్ల నిర్వహణ కొలతలపై అవగాహన కల్పించారు. ఏపీఓ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు వచ్చేవారికి జాబ్‌కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఒకరికి బదులు మరొకరికి మస్టర్ వేయవద్దని, ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేసే విధంగా మేట్లు చూడాలన్నారు. పనులను సక్రమంగా చేయించే బాధ్యత మేట్లు తీసుకోవాలన్నారు. ఈసీ చినకోటయ్య, బీఎఫ్‌టీ జక్రయ్య, టీఏలు రాజశేఖర్, రాఘవులు, మహేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



మేట్లకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

అటవీ శాఖకు భూమి బదలాయించాలి

● జాయింట్ కలెక్టర్‌కు ఎంపీపీ వాకా వినతి

మర్రిపూడి: పొదిలికొండ ఘాట్‌రోడ్ నిర్మాణంలో అటవీ శాఖ నష్టపోయిన భూమికి బదులుగా 909–3 సర్వే నంబరులోని 3.75 ఎకరాల భూమిని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులుకు ఎంపీపీ వాకా వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన జేసీని ఎంపీపీ కలిసి వినతి పత్రం అందజేశారు. గతంలో పృథులగిరి లక్ష్మీనృసింహ్మాస్వామి దేవస్థానానికి ఘాట్‌రోడ్ నిర్మించగా రిజర్వు ఫారెస్ట్‌కు చెందిన 1.5 హెక్టార్ల భూమిని వినియోగించుకున్నట్లు తెలిపారు. దీనికి బదులుగా మర్రిపూడి గ్రామ సర్వే నంబరు 909–1లో అంతే భూమిని అటవీశాఖ వారికి స్వాధీనం చేసినట్లు చెప్పారు. అయితే 909–1 సర్వే నంబర్లో భూమికి బదులుగా 909–3 సర్వే నంబర్‌లో భూమిని అటవీ శాఖకు చెందేలా ఉత్తర్వులు ఇవ్వాలని ఎంపీపీ విన్నవించారు. ఆయన వెంట సర్పంచ్ కె.భాస్కర్, బీఎల్ఎన్ శాస్త్రి, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, ఇనుకొల్లు మాదిరెడ్డి, కోండ్రు ఇజ్రాయిల్, పడిదపు వెంకటేశ్వర్లు ఉన్నారు.



జాయింట్ కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి

Paper Publication Substitutes Service FORM NO - 14 [See Regulation-33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam-530020

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

R.P.No.85 of 2023 in OA No.471 of 2019

Union Bank of India (e-Andhra Bank), Kandukur Branch, Prakasam District
Versus
M/s. CSR Infratech India P. Ltd., & Others

To
(CD 1) **M/s. CSR Infratech India P. Ltd.,** Oguru Village, Kandukuru Mandal, Prakasam District.
(CD 2) **Sri Challa Srinivasa Rao, S/o Kondaiah,** Oguru Village, Kandukuru Mandal, Prakasam District.
(CD 3) **Sri Challa Nageswara Rao, S/o Kondaiah,** Oguru Village, Kandukuru Mandal, Prakasam District.
(CD 4) **Sri Challa Tulasi alias Rama Tulasamma, W/o Srinivasa Rao,** Oguru Village, Kandukuru Mandal, Prakasam District.
(CD 6) **Sri Challa Madhava Rao, S/o Kotaiah,** Oguru Village, Kandukuru Mandal, Prakasam District.
(CD 7) **Smt Challa Lakshmamma, W/o Kondaiah,** Oguru Village, Kandukuru Mandal, Prakasam District.
(CD 9) **Smt M Koteswaramma,** Oguru Village, Kandukuru Mandal, Prakasam District.
(CD 10) **R.K.Township Promoters Pvt Ltd,** Oguru Village, Kandukuru Mandal, Prakasam District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam in OA/471/2019** an amount of **Rs.11,22,91,021/- (Rupees Eleven Crores Twenty Two Lakhs Ninety One Thousand Twenty One Only)** along with pendentelite and future interest @15.40% p.a. compound quarterly rests w.e.f **07/05/2019** till realization and costs has become due against you (Jointly and severally/Fully /Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **09/01/2024 at 10:30 a.m.** for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to Pay,-
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

(Given under my hand and the seal of the Tribunal, on this date 05/12/2023

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer